# స్వయంకృషితోనే

# హిమాలయా స్థాయికి అక్కినేని



- వేడుకగా అక్కినేని జాతీయ అవార్డుల పురస్కారాలు

**తమిళసినిమా:** మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరుతో అవార్డుల పురస్కారాలంటే చాలా విశిష్టతో కూడుకున్నవై ఉంటాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో అక్కినేని నాగేశ్వరరావు పలు ఏళ్ల విదేశాలలోని ప్రముఖ ప్రవాసాంధ్రులకు తన పేరుతో అవార్డులను అందించి ఘనంగా సత్కరించారు. సరిగా అలాంటి అక్కినేని నాగేశ్వరరావు పేరుతో అంతర్జాతీయ అవార్డులను అమెరికాకు చెందిన ప్రవాస భారతీయులు ప్రసాద్ తోటకూర,రవి కొండబోలు,శారద ఆకునూరి,ధామ బక్తవచ్ఛలు,రావు కల్వల తదితర నాగేశ్వరరావు అభిమానులు గత మూడేళ్లగా అక్కినేని పౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ ద్వారా వివిధ రంగాలకు చెందిన  తొమ్మిది మంది లబ్దిప్రతిష్టుల సేవలను గుర్తించి వారికి ప్రదానం చేస్తున్నారు. మూడవ అక్కినేని అంతర్జాతీయ అవార్డుల పురస్కార కార్యక్రమం బుధవారం సాయంత్రం స్థానిక తేనాంపేటలోని కామరాజర్ హాలులో జరిగింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షుడిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో అపోలో వైద్య సంస్థల అధిపతి పద్మవిభూషణ్, డాక్టరు ప్రతాపరెడ్డి ముఖ్య అతిధిగా విశ్చేశారు.మహా నటి సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి, నోబెల్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు ఆర్.వి.భాస్కరన్, జేకేరెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఆ వేదికపై  పద్మశ్రీ గుత్తా మునిరత్ననాయుడుకు జీవిత సాఫల్య అవార్డును, డాక్టరు సీఎంకే.రెడ్డికి వైద్యరత్న అవార్డును, వీఎల్.ఇందిర దత్‌కు విశిష్ట వ్యాపార రత్న అవార్డును, డాక్టరు రంగరాజన్, శకుంతల రంగరాజన్‌లకు విద్యారత్న అవార్డును, సినీనటుడు రావి కొండలరావుకు సినీరత్న అవార్డును, నట్లూరి వెంకటేశ్వర్లును రంగస్థల రత్న అవార్డును, ఉమా ముత్తురాం, నారాయణస్వామి ముత్తురాాంలకు సేవారత్న అవార్డును, జయవేల్ చల్‌లెన్సు యువరత్న అవార్డును, ఈశ్వరప్రసాద్‌ను వినూత్న రత్న అవార్డు అంటూ వివిధ రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులకు అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. పద్మవిభూషణ అక్కినేని అంతర్జాతీయ మూడవ అవార్డు ప్రధాన కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ కషి ఉంటే మనుష్యులు రుషులు అవుతారు అన్న




వేటూరు సుందరరామమూర్తి రాసిన పాటకు నిదర్శనం అక్కినేని. స్వయం కషితో హిమాలయ స్థాయికి ఎదిగిన మహా నటుడు అక్కినేని. తెలుగు సినిమాకి మహానటులు ఎన్‌టిరామారావు, అక్కినేని నాగేశ్వర రావు రెండు కళ్లు లాంటి వారు. ముఖ్యంగా అక్కినేని నాగేశ్వరరావు ఎంత మహోన్నత నటుడు అని ప్రపంచం గుర్తించింది. అయితే ఆయన నటుడి కంటే గొప్ప వ్యక్తిత్వం కలవాడన్నారు. ఏ విషయంలో నైనా అనర్గళంగా మాట్లాడగల గొప్ప వక్త అక్కినేని. అమెరికా ఆహ్వానంపై వెళ్ళిన తొలి నటుడు అక్కినేని నాగేశ్వరరావు. ఆయనపై ఉన్న గౌరవంతో తోటకూర ప్రసాద్, రవి తొండబోలు, శారద ఆకునూరి, దామ భక్తవత్సలు మొదలగు తొమ్మిదిమంది అమెరికాలో నివసిస్తున్న ప్రవాశ భారతీయులు అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పేరుతో సంస్థను నెలకొల్పి ఈ అవార్డులను ప్రదానం చేయడం గొప్ప విషయమని చెప్పారు. పద్మశ్రీ గుత్తా







మునిరత్ననాయుడు మాట్లాడుతూ నాకు అక్కినేని నాగేశ్వరరావు రేడియో అక్క ద్వారా పరిచయం అయ్యారు. నేను ఆయన గురించి కథానాయకుని కథ పేరుతో 27 పుస్తకాలు రాశానని తెలిపారు. మంచి మనిషి మరో పుస్తకాన్ని రచించారు. 2012లో అక్కినేని ద్వారా సత్కారం పొందడం ఎప్పటికీ మరచిపోను. సీనియర్ నటుడు రావి కొండలరావు మాట్లాడుతూ అక్కినేని మహానటుడే కాదు మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. ఎలాంటి పాఠం, దక్షత నేర్చుకోవాలో అంతగా ఆయన నుంచి ఈ తరం నేర్చుకోవచ్చు. ఆయనకు టైమ్ అంటే టైమే. కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుండేవారు. చాలామందికి ఇగో ఉండేది. నేను ప్రేమించి చూడు చిత్రంలో అక్కినేనికి తండ్రిగా నటించాను. కొన్ని సన్నివేశాలలోనే ఒరే గాడిద ఎక్కడ తిరుగుతున్నావు అని మాట్లాడాలి ఆ డైలాగ్ చెప్పడానికి నేను భయపడ్డాను. ఈ విషయాన్ని ఆయనతో చెప్పగా మీరు పిలుస్తుంది నీ కొడుకుని అంతేకాని అక్కినేని నాగేశ్వరరావును కాదు అని ప్రోత్సహించిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు. ఇందిరాదత్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు పేరు మీద అంతర్జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందించదగ్గ విషయం. నాకు వ్యాపారం విశిష్ట వ్యాపారరత్న అవార్డును అందించారు. మా సంస్థ కెసిపి ఇప్పటికి 70 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఈ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అపోలో వైద్య అధిపతి డాక్టర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నాకు నాగేశ్వరరావుతో 80 ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన విజన్ ఒక నటుడిగా, మహోన్నత వ్యక్తిగా ఎదగడానికి అందరికీ తోడ్పడుతుంది. ముందుగా ప్రముఖ సంగీత దర్శకుడు జీ.ఆనంద్ సారథ్యంలో స్వరమాధురి సంగీత బృదం అక్కినేని ఆరాధన పేరుతో అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాలలోని మధుర గీతాల విభావరి ఆహుతులను ఎంతగానే అలరించింది.అక్కినేని సొండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ వ్యవస్థాప అధ్యక్షుడు డా.ప్రసాద్ తోటకూర, అధ్యక్షుడు రవి కొండబోలు, ఉపాధ్యక్షురాలు శారద అకునూరి, కార్యదర్శి ధామ భక్తవచ్చలు,కోశాధికారి రావు కల్వల, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డా.శ్రీనివాసరెడ్డి ఆళ్ల, చలపతిరావు. కొంద్ర కుంట, మురళి.వెన్నం నిర్వాహకంలో అవార్డుల పురస్కార కార్యక్రమం బ్రహ్మాండంగా జరిగింది.


సాక్షి SAKSHI TELUGU DAILY Thu, 15 December 2016
epaper.sakshi.com//c/15372580